ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 29
సంచిక : 29
పేజీలు : 3
శనివారం, ఆగస్టు 30, 2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## మొదటి ప్రమాద హెచ్చరిక జారీ..

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**టీ మీడియా, ఆగస్టు 29,భద్రాద్రి కొత్తగూడెం** :సాయంత్రం 07.22 గంటలకు భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 43.00 అడుగులకు చేరుకున్నది . ప్రస్తుతం 9,32,288 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో గోదావరిలో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.గోదావరి నది పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముంపు ప్రాంతాలప్రజలను పునరావాసకేంద్రాలకు తరలించాలని

మిగతా 3లో

# సంక్షేమం ధ్యేయంగా పాలన

**-మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**-పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలోపంపిణీ లు**





**టి మీడియా, ఆగస్టు 29,కూసుమంచి:**పేదల సంక్షేమం ధ్యేయంగా ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రివర్యులు, శుక్రవారం కూసుమంచి మండలంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించి, పిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు షుఉస్, రెండు జతల సాక్స్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గతంలో ఉన్న బీటీ రోడ్డు గత సంవత్సరం వచ్చిన వరదలో కొట్టుకొని పోయిందని, కోటి 22 లక్షలతో పాలేరు పిడబ్ల్యుడి రోడ్డు నుంచి హత్య తండా వరకు బీటీ రోడ్డు మరమ్మతుల, పునరుద్ధరణకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. హత్యతండా గ్రామానికి లింక్ కెనాల్ తో కలుపుకొని సుమారు 249 కోట్లు మంజూరు చేసుకున్నామని అన్నారు. గతంలో వరదలకు దెబ్బతిన్న కాలువలు, రోడ్ల మరమ్మత్తు పనులు, అంతర్గత సీసీ రోడ్డు, పశు వైద్యశాల, త్రాగునీటి సరఫరా పనులు, లింక్ కెనాల్ నిర్మాణం వంటి అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. టెండర్ ప్రక్రియ త్వరగా ముగించి అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు చర్యలు చేపడతామని అన్నారు.మల్లాయిగూడెం నుంచి భగత్ వీడు వరకు 3 కోట్ల 30 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, 45 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు నిర్మించామని, త్రాగునీటి సమస్యలు పరిష్కరించామని, ప్రజాప్రభుత్వం వచ్చిన తర్వాత 3 కోట్ల 76 లక్షలు ఖర్చు చేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు.లింగారంతండాలో 20 లక్షల రూపాయలతో చేపట్టిన గ్రామ పంచాయతీ భవనం నేడు ప్రారంభించామని అన్నారు. ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి లింగారం తండా వరకు కోటి 28 లక్షలతో రోడ్డు మంజూరు చేసామని, ఈ పనులు వర్షాకాలం ముగిసే నాటికి టెండర్ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని అన్నారు. ఈ గ్రామానికి 46 లక్షల అంతర్గత సిసి రోడ్లు అందించామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసిన తర్వాత లింగారాం తండా, గన్యా తండా వేరు వేరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గ్రామ పంచాయతీ భవనానికి ప్రహరీ గోడ, అంగన్వాడీ భవనం త్వరలో మంజూరు చేస్తామని అన్నారు.జీళ్ల చెరువు గ్రామంలో 2 కోట్ల 25 లక్షలతో నిర్మించనున్న ఆర్ అండ్ బి రోడ్డు నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ వరకు ఉన్న ఘాట్ రోడ్డు, 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. జీళ్ళ చెరువు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం డబుల్ లైన్ రోడ్డు, సైడ్ డ్రైయిన్లతో అద్భుతంగా తీర్చిదిద్దే దిశగా డిజైన్ చేశామని, ఈ రోడ్డు త్వరగా పూర్తి చేసి ఆలయానికి వచ్చే భక్తులకు ఉపయోగంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. రాబోయే రోజులలో అర్హులైన పేదలందరికీ తప్పనిసరిగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన రోడ్డు అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు.20 లక్షల రూపాయలతో నూతన పంచాయతీ కార్యాలయం నిర్మించుకున్న లింగారంతండా గ్రామస్తులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజులలో కొత్తగా వచ్చే కార్యవర్గం గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి లింగారం తండ గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకుని వెళ్లాలని కలెక్టర్ ఆకాంక్షించారు. .అనంతరం కూసుమంచి మండలం జీళ్లచెరువు ఎం.పి.పి.ఎస్. పాఠశాలలో

మిగతా 2లో



## ఈఓ బాధ్యతలు చేపట్టిన కె దామోదర్ రావు

**టి మీడియా, ఆగస్టు 29, భద్రాచలం:**
భద్రాచల శ్రీ సీతరామచంద్ర స్వామి వారి ఆలయం నూతన కార్యనిర్వాహక అధికారిగా కె దామోదర్ రావు శుక్రవారం రోజు బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మట్లాడుతు భక్తులకు రామాలయంలో మెరుగైన సేవలు అందించడమే కర్తవ్యంగా పని చేస్తానని తెలిపారు.



## మార్కెట్ ప్రారంభించిన ఎస్పీ

**టి మీడియా, ఆగస్టు 29, కొత్తగూడెం:** కొత్తగూడెం పట్టణంలో న్యూ బిగ్ బజార్ సూపర్ మార్కెట్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్ ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా టీపీసీసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు, సిపిఐ జిల్లా సెక్రటరీ సాబీర్ పాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజు రోజుకు అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్తున్న కొత్తగూడెం పట్టణంలో సామాన్యులకు

మిగతా 3లో



## జర్నలిస్టులకు కేటాయించిన స్థలంలో గ్రావెల్ మాయం

**టీ మీడియా, ఆగస్టు 29,ఖమ్మం :**



జర్నలిస్టులకు కేటాయించిన 23 ఎకరాల ఎన్ ఎస్ పి కాల్వకట్ట స్థలంలో కొందరు వ్యక్తులు గుట్టు చప్పుడు కాకుండా వాహనాల ద్వారా కోట్లాది రూపాయలు విలువ చేసే గ్రావెల్ ను తోలుకు పోతున్నారు. రాజుల సొమ్ము రాళ్లపాళ్లు మాదిరిగా ఒకడు ఫెన్సింగ్ వేస్తాడు, మరొకడు మొక్కలు నాటుతాడు, ఇంకొందరు ఏకంగా మట్టినే తోలుకబోతున్నారు.లిరాజుల సొమ్ము రాళ్లపాళ్లు మాదిరిగా ఒకడు ఫెన్సింగ్ వేస్తాడు, మరొకడు మొక్కలు నాటుతాడు, ఇంకొందరు ఏకంగా మట్టినే తోలుకబోతున్నారు.

# ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ**



**టి మీడియా, ఆగస్టు 29 , ఖమ్మం:**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీలు సహకరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలకు వార్డుల వారిగా డ్రాఫ్ట్ ఫోటో ఎలక్టోరోల్ గ్రామ పంచాయతీ, మండల పరిషత్ కార్యాలయాల్లో ఈ నెల 28 న ప్రదర్శించామన్నారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై కార్యాచరణ చేశామన్నారు. అసెంబ్లీ ఓటర్లను వార్డుల వారిగా గ్రామ పంచాయతీ ఎలక్టోరోల్ పై తిరిగి కూర్పుకు సంబంధించి అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30 లోగా సంబంధిత ఎంపిడివో కు సమర్పించాలన్నారు. ఇట్టి అభ్యంతరాలను ఈ నెల 31 న పరిష్కరించి, సెప్టెంబర్ 2 న వార్డుల వారిగా గ్రామ పంచాయతీ తుది ఫోటో ఎలక్టోరల్ రోల్స్ పబ్లికేషన్ చేయనున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. జిల్లాలో 571 గ్రామ పంచాయతీలకు గాను 5 వేల 214 వార్డులు ఉన్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. 8 లక్షల 2 వేల 690 ఓటర్లకు 5 వేల 214 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేశామన్నారు. ఈ నెల 30 న మండల స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, జెడ్పి డిప్యూటీ సిఇఓ నాగపద్మజ, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధులు స్వర్ణ సుబ్బారావు, పసుమర్తి శ్రీనివాస్, బహుజన సమాజ్ పార్టీ నుండి మిట్టపల్లి కిషోర్, బిజెపి నుండి జి. విద్యాసాగర్ రావు, వై. రాఘవ రావు, సిపిఐ(ఎం) నుండి బండి రావెలు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి ఏ. గోపాల్ రావు, ఎస్. రాజయ్య, భారత రాష్ట్ర సమితి నుండి బి. తిరుమల రావు, బెల్లం వేణుగోపాల్, బంక మల్లయ్య, తెలుగుదేశం పార్టీ నుండి కె. కరుణాకర్, ఎం. లహరి, సీపీఐ నుండి ఎం. శ్రీనివాసరావు, ఎస్. నరసింహ రావు, సిపిఐ(ఎంఎల్) ప్రతినిధి ఝాన్సీ లక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం

**టీ.మీడియా.ఆగస్టు29.చింతూరు:**
చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గిడుగు రామమూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషాదినోత్సం హిందీ విభాగాధిపతి కె. శైలజ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.రత్న మాణిక్యం ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థినీ,విద్యార్థులను ఉద్ధేశించి మాట్లాడుతూ అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ప్రకాశం జిల్లాలోని గిద్దలూరు గ్రామం లో 1863 ఆగస్టు 29వ తేదీన జన్మించిన గిడుగు వెంకట రామమూర్తి వ్యహరిక భాషోద్యమంలో పాల్గొని తెలుగు భాష సరళమైన ప్రజల వాడుక భాష గా అభివృద్ధికి కృషి చేసిన గొప్ప కవి, రచయిత అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్ మాట్లాడుతూ తెలుగు భాష గొప్ప తనం, భావజాలం గొప్పదనన్నారు. హిందీ విభాగాధిపతి కె. శైలజ మాట్లాడుతూ గిడుగు వెంకట రామమూర్తి కృషి ఫలితంగా తెలుగు వ్యహరిక భాష గా, వాడుక భాషగా అందరికీ అందుబాటులోకి వచ్చింది. 1966 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగును అధికార భాష గా గుర్తించారన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు జి. వెంకట్రావు ,యస్ .అప్పనమ్మ ,కె.శకుంతల,జి.హరతి, యం. నాగ మోహన్ రావు , జి.సాయి కుమార్, బి. శ్రీనివాస్ రావు, ఆర్. మౌనిక, యన్.ఆనంద్, మోనిక, వివిఎస్. మూర్తి, సంగం నాయుడు, శీనయ్య, కన్నయ్య, సుబ్బారావు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## జాతీయ క్రీడా, తెలుగు భాషా దినోత్సవాలు

**టి మీడియా, ఆగస్టు 29,పినపాక ప్రతినిధి:**
పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ క్రీడా ,తెలుగు భాష దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో మేజర్ ధ్యాన్ చంద్ ఫోటోకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి కొమరం నాగయ్య మాట్లాడుతూ,మేజర్ ధ్యాన్ చంద్ క్రీడా జీవితం గురించి వివరించారు. క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు, మానసికస్థితిని మెరుగుపరచడమే కాకుండా క్రమశిక్షణ ,పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని, అందుకని విద్యార్థులు క్రీడలపట్ల ఆసక్తి కనపరచాలన్నారు. తెలుగు బాష సస్యశ్యామలమైనది. దేశబాషలందు తెలుగు లెస్స అనే నానుడిని మరిచిపోరాదన్నారు. ఎన్ని భాష లు నేర్చినా తెలుగు భాషను మర్చిపోరాదని విద్యార్ధులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే

**టి మీడియా, ఆగస్టు 29,పినపాక ప్రతినిధి:**
బూర్గంపాడు మండలం, సారపాకలో 85 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను శుక్రవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.సారపాక గ్రామపంచాయతీ లోని రాజీవ్ నగర్ కాలనీ, గాంధీనగర్, భాస్కర్ నగర్, ఒడియా క్యాంపు, బొగ్గు సూరగుట్ట, మహేందర్ కాలనీ లో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, తహసీల్దార్ ప్రసాద్ , ఎంపీడీవో జమాల్ రెడ్డి , పంచాయతీరాజ్ డిఇ వెంకటేశ్వర్లు , ఏఈ చారి , ప్రభుత్వాధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ కిస్తీలు కట్టని ప్రభుత్వం



**-మాజీ ఉప సర్పంచ్ అకౌంట్ హెూల్డ్**

**టీ మీడియా, ఆగస్టు 29, మధిర :**
రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు కొనుగోలు చేసిన ట్రాక్టర్లకు కిస్తీలు చెల్లించకపోవడంతో షఉరిటీగా ఉన్న మాజీ ఉప సర్పంచ్ బ్యాంక్ ఖాతాను అధికారులు హెూల్డ్‌లో పెట్టారు. ఖమ్మం జిల్లా మధిర మండలం తొండల గోపారం గ్రామ పంచాయతీ కోసం అప్పటి ప్రభుత్వం ట్రాక్టర్‌ను కొనుగోలు చేసి, బాధ్యత గ్రామ పంచాయతీలకు అప్పగించింది. గ్రామ పంచాయతీ ట్రాక్టర్ కొనుగోలుకు అప్పటి గ్రామ ఉప సర్పంచ్ చేబ్రోలు రాజేశ్వరి షఉరిటీ సంతకం చేశారు. ప్రభుత్వం మారడంతో ట్రాక్టర్ కొనుగోళ్లకు నిధులు చెల్లించకపోవడంతో కిస్తీలు పెండింగ్‌లో పడ్డాయి.గత 9 నెలలుగా కిస్తీలు గ్రామ పంచాయతీ చెల్లించడం లేదు. ఈ కారణంగా మధిర స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు షఉరిటీగా ఉన్న మాజీ ఉప సర్పంచ్ చేబ్రోలు రాజేశ్వరి వ్యక్తిగత అకౌంట్‌ను హెూల్డ్ లో పెట్టారు. ఈ విషయమై అడుగగా గ్రామ పంచాయతీ ట్రాక్టర్ తాలూకా కిస్తీలు చెల్లించనందువల్ల అకౌంట్‌ను హెూల్డ్‌లో పెట్టడం జరిగిందని బ్రాంచ్ మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్ తెలిపారు. తమ పదవీకాలం ముగిసిందని, అకౌంట్‌లో ఉన్న డబ్బులు పిల్లల చదువు, అత్యవసరాల కోసమని చెప్పి హెూల్డ్ నుండి తొలగించాలని కోరగా.. సదరు మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్ మీ ఆధార్ కార్డుపై ఎన్ని ఖాతాలు ఉంటే అన్ని ఖాతాలను హెూల్డ్ లో పెడతామని తెలిపినట్లుగా ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంతో తమకు సంబంధం లేదని, నిధులు వస్తాయో రావో తెలియదని, కిస్తీలు చెల్లిస్తే అప్పుడు అకౌంట్‌ను హెూల్డ్ నుండి తొలగిస్తామని తెలిపినట్లుగా ఆమె వెల్లడించింది. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ ఎన్నికలను సకాలంలో నిర్వహించడంలో విఫలం కావడం, గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకపోవడం వల్లే ఈ సమస్య వచ్చిందని మండిపడుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలకు గ్రామ అభివృద్ధి కోసం సహకరించే వారికి శాపంగా మారిందన్నారు. తనకి జరిగిన అన్యాయంపై మాజీ ఉప సర్పంచ్ రాజేశ్వరి మధిర మండల పరిషత్ కార్యాలయం ఎదుట సిపిఎం నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మధిర మండల కార్యదర్శి మండల సైదులు మాట్లాడుతూ.. వెంటనే రాజ్యలక్ష్మి అకౌంట్‌ను హెూల్డ్ నుండి తొలగించాలని, గ్రామ పంచాయతీ నుండి చెల్లించాల్సిన కిస్తీలను పంచాయతీ అధికారులు చెల్లించాలన్నారు. గ్రామ పంచాయతీలకు ఇవ్వాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే రాజ్యలక్ష్మి కుటుంబానికి అండగా సిపిఎం పోరాడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ఎర్రుపాలెం పార్టీ కార్యదర్శి మద్దాల ప్రభాకర్ పార్టీ, నాయకుడు ఎలిజాల గోపి పాల్గొన్నారు.



## జాతీయ క్రీడా దినోత్సవం

**టి మీడియా, ఆగస్టు 29, ముదిగొండ :** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతిని శుక్రవారం బాణాపురం ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. పాఠశాల విద్యార్థులచే క్రీడా ప్రతిజ్ఞ చేయించారుబాణాపురం నుండి క్రికెట్ క్రీడలో జాతీయ స్థాయికి ఎంపిక కాబడిన పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థిని వై. రచిత, బి. రేవతి ( స్కూల్ గేమ్స్ అండర్- 17 నేషనల్ ప్లేయర్ ) లను ఘనంగా సత్కరించడం జరిగింది.అనంతరం విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వెంకటరామిరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## సూర్య విక్రమాదిత్య పుట్టినరోజు వేడుకలు

**టి మీడియా, ఆగస్టు 29, ముదిగొండ :** వల్లభి గ్రామంలో యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బిచ్చాల అన్వేష్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ సహకారంతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క - నందిని విక్రమార్క తనయుడు యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మల్లు సూర్య విక్రమాదిత్య పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ చేశారు రాబోయే రోజుల్లో సూర్య విక్రమాదిత్య రాష్ట రాజకీయాలలో రాణించాలి అని , సంతోషంగా ఉండాలి అని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలూరి భాస్కర్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు పిల్లుట్ల రాఘవ, షేక్ గుడ్ సాహెబ్, ఎస్సి సెల్ అధ్యక్షులు చేకూరి రామారావు, యువజన కాంగ్రెస్ నాయకులు దరిపల్లి వెంకటేష్ , సురపల్లి అనిల్ , సూరపల్లి వీరబాబు , లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం ధ్యేయంగా పాలన

1వ తరగతి నుండి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో షఉస్, రెండు జతల సాక్స్ లను మంత్రి పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, డిప్యూటీ సిఈఓ నాగపద్మజ, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, అధికారులు, పాల్గొన్నారు.




## ఓటరు డ్రాఫ్ట్ జాబితా విడుదల

**టి మీడియా, ఆగస్టు 29,పినపాక ప్రతినిధి:**
సెప్టెంబర్ లో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో,ఎన్నికల సంఘం గురువారం ఓటరు డ్రాఫ్ట్ జాబితాను విడుదల చేసింది. ఓటరు డ్రాఫ్ట్ జాబితాను అశ్వాపురం మండలంలోని 24 గ్రామపంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులలో అందుబాటులో ఉంచారు. జాబితాను 29, 30,31 మూడు రోజులు పరిశీలించి, ఆగస్టు 31వ తేదీ లోగా అభ్యంతరాలను మండల అధికారులకు తెలియ జే యాలన్నారు. దీంతో అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఓటర్ జాబితా పరిశీలనలో నిమగ్నమయ్యారు. అశ్వాపురం పంచాయతీ కార్యాలయంలో హెూటల్ జాబితాను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి,యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ కుమార్ పరిశీలించారు.

## యువజన,ప్రజా సమస్యలపై పోరాటాలు

**-డీవైఎఫ్ఐ నేత చింతల రమేష్**

**టీ మీడియా,ఆగస్టు29, సింగరేణి (కారేపల్లి) :** యువజన, ప్రజా సమస్యలపై డీవైఎఫ్ఐ నిరంతరం సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్ అన్నారు. శుక్రవారం కారేపల్లి మండల మహాసభ భాగం రామనర్సయ్య భవన్‌లో దారావత్ వినోద్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో చింతల రమేష్ మాట్లాడుతూ. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం యూత్ డిక్లరేషన్ అమలు చేయకుండా కల్లబల్లి కబుర్లు చెప్తూ కాలం వెళ్లదీస్తుందన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు ఇవ్వడంలో విఫలం చెందారన్నారు.



ఖమ్మం జిల్లాలో బలమైన పోరాటాల రూపకల్పనకు ఆగస్టు 31న ఖమ్మం మంచికంటి భవన్ లో డీవైయఫ్ఐ జిల్లా మహాసభలు జరుగుతున్నాయన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక**



డీవైఎఫ్ఐ కారేపల్లి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష,కార్యదర్శులుగా ధారావత్.వినోద్, ఆదెర్ల వినయ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల ఉపాధ్యక్షులుగా చినుముల భరత్,నరేష్, కిన్నెర కిరణ్, గడ్డం.దీలిఫ్, సహాయ కార్యదర్శులుగా నవీన్, నరేందర్, సంపత్, సాంబ కమిటీ సభ్యులుగా వెంకటేష్, శ్రీధర్, అనిల్, రణధీర్, సలీమ్, రఘు, నాగరాజు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, సీఐటీయు మండలకన్వీనర్ కే.నరేంద్ర, అదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు చిత్రపటానికి నివాళులర్పించిన నాయకులు



**టీ మీడియా,ఆగస్టు29, సింగరేణి (కారేపల్లి) :** కారేపల్లి మండలం మున్నూరు కాపు సంఘం నాయకులు వాకాటి సురేష్ మాతృమూర్తి సుజాత సంస్మరణ కార్యక్రమంలో శుక్రవారం జరిగింది. వైఎస్ఎన్ గార్డెన్‌లో నిర్వహించిన సంస్మరణ కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు, మున్నూరుకాపు సంఘం నాయకులు హాజరై సుజాత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. వాకాటి సురేష్‌ను కలిసి సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల, నాయకులు అడప పుల్లారావు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, వజ్జా రామారావు, కరకపల్లి రాయమల్లు, ముండ్ల ఏకాంబరం, సీపీఐ(ఎంఎల్) నాయకులు వై.ప్రకాష్, జానకీ, సీపీఐ నాయకులు ఉంగరాల సుధాకర్, మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు గమిడి నరసింహారావు, ముత్యాల సురేష్, నాయకులు తేళ్ల శ్రీనివాసరావు, పగడాల నాగేశ్వరరావు, కేతిమళ్ల శ్రీను, పోట్లకాయల రమేష్, నూకల నగేష్ పాల్గొన్నారు.



## ఓపెన్ జిమ్ పనులకు శంకుస్థాపన

**టి మీడియా, ఆగస్టు 29,భద్రాచలం :** భద్రాచలం పట్టణంలోని జూనియర్ కాలేజీ గ్రౌండ్లో ఓపెన్ జిమ్ పనులకు శంకుస్థాపన చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొబ్బరి కాయ కొట్టి పనులు ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ సభ్యులు, మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

**టీ.మీడియా, ఆగస్టు29,చింతూరు:** చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.రత్న మాణిక్యం ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థినీ,విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 1905 ఆగష్టు 29న మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. భారతదేశనికి హాకీ లో స్వర్ణ యుగంగా పరిగణించదగిన 1928,1932,1936సం.లో ఒలింపిక్స్ క్రీడల్లో పాల్గొని వరుసగా మూడు బంగారు పతకాలు సాధించి క్రీడాభివృద్ధి కృషి చేసిన గొప్ప క్రీడాకారుడనన్నారు. క్రీడలు వలన ఆరోగ్యం, దేహదారుఢ్యంతో పాటు ఐక్యతా భావం పెంపొందుతుందన్నారు.వైస్ ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు ఆర్.మౌనిక మాట్లాడుతూ భారతదేశంలో హాకీ క్రీడాకారుఢు గొప్ప పేరు ప్రఖ్యాతులు పొందిన వ్యక్తి ధ్యాన్ చంద్ అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు , బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు జి. వెంకట్రావు,యస్ .అప్పనమ్మ ,కె.శకుంతల,జి.హారతి, కె. శైలజ, యం.నాగ మోహన రావు , జి.సాయి కుమార్, బి. శ్రీనివాస రావు, యన్.ఆనంద్,పి. మోనిక,విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మొదటి ప్రమాద హెచ్చరిక జారీ..

అధికారులను ఆదేశించారు వరదపరిస్థితులను జిల్లాయంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తున్నదని, ఎటువంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే అవసరమైన చర్యలు తీసుకోబడతాయని పేర్కొన్నారు.ప్రజలు రక్షణ చర్యల్లో సహకరించాలని, అధికారుల సూచనలను ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్ కోరారు. అత్యవసర సేవలకు కంట్రోల్ రూమ్ నెంబర్లకు సంప్రదించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# అమేజాన్ కు ఎంపికైన యస్.బి.ఐ.టి. విద్యార్థిని

**టి మీడియా, ఆగస్టు 29, ఖమ్మం బ్యూరో:** ప్రముఖ అంతర్జాతీయ సంస్థ అమెజాన్ కు తమ విద్యార్థిని షేక్. పర్వీన్ తభస్సుమ్ ఎంపికైనట్లు యస్.బి.ఐ.టి. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. లేఆఫ్స్ జరుగుతున్న ప్రస్తుత తరుణంలో కూడా ఉద్యోగం సాధించడం తమ కళాశాలకు గర్వకారణం అని తెలిపారు. కష్టపడి చదివితే తప్పక విజయం సాధిస్తారని అందుకు పర్వీన్ తభస్సుమ్ ఒక ఉదాహరణ అని తెలిపారు.కొలాబెరా డిజిటల్ సంస్థకు క్లైంట్గా ఉన్న అమేజాన్కు క్యాటలాగ్ స్పెషలిస్ట్గా తమ విద్యార్థిని ఎంపికవడం గర్వించదగ్గ విషయంగ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాఎఎ జి. ధాత్రి తెలిపారు. విద్యార్థులకు మొదటి సంవత్సరం నుండే ట్రైనింగ్స్ అందించడం వల్ల ఇది సాధ్యమైందని, ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక పర్యవేక్షణ కలిగి ఉంటామని అందువల్లనే ప్లేస్మెంట్స్ విషయంలో హైదరాబాద్కు ధీటుగా పోటీపడగలుగుతున్నామని తెలిపారు.క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్, ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఆప్టిట్యూడ్ వంటి వివిధ అంశాలపై ట్రైనింగ్ అందించడం ద్వారా అంతర్జాతీయ కంపెనీలకు తమ విద్యార్థులు ఎంపికవుతున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. క్యాట్లాగ్ స్పెషలిస్ట్గా తొలుత 3.50 లక్షలు వార్షిక ఆధాయంగ అందుకుంటుందని తెలిపారు. కృత్రిమ మేధ వల్ల ఉద్యోగాల కొంత కంటే కొత్త ఉద్యోగాలు సృష్టింపబడతాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఎంపికైన పర్వీన్ తభస్సుమ్ ను కళాశాల యాజమాన్యం అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు



## కనీస వేతనాలు ఇవ్వాలి

**8 గంటల పని విధానాన్ని అమలు చేయాలి**

**సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా**




**టీ మీడియా, ఆగస్టు 29, కొత్తగూడెం :** కార్మికులకు కనీస వేతన విధానాన్ని అమలు చేయకుండా యాజమాన్యాలు శ్రమ దోపిడీకి గురి చేస్తున్నాయని సీఐటీయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కె.బ్రహ్మాచారి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట షాప్ ఎంప్లాయిస్, పెట్రోల్ బంక్ వర్కర్స్, గ్రామ పంచాయతీ కార్మికులు, బేకరీ కార్మికులు, స్వచ్ఛమిత్ర కార్మికులు, ఆటో డ్రైవర్లు, క్యాజువల్ కార్మికులు, వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న కార్మికులు, వివిధ రంగాల్లో రోజువారి వేతనంతో పని చేస్తున్న కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు అతి తక్కువ వేతనాలతో జీవితాన్ని వెళ్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం లేక అనారోగ్య పాలవుతున్న కార్మికులను సంబంధిత యాజమాన్యాలు పట్టించుకోవడం లేదన్నారు.నెలకు 30 రోజులు పని చేస్తున్నారని, ప్రతి ఆదివారం వేతనంతో కూడిన సెలవులు కూడా ఇవ్వడం లేదని, అట్టి యాజమాన్యాలపై సంబంధిత కార్మిక శాఖ అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలన్నారు. . అనంతరం జిల్లా కార్మిక శాఖాధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు దొడ్డ రవి కుమార్, జిల్లా కోశాధికారి జీలకర్ర పద్మ, జిల్లా సహాయ కార్యదర్శి కె.సత్య , జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేశ్, తాళ్లపల్లి కృష్ణ, నిమ్మల మధు, లిక్కి బాలరాజు, వివిధ రంగాల కార్మిక సంఘం నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో దారుణం..

**-ఫస్టియర్ విద్యార్థులపై సీనియర్ల దాడి**



**టి మీడియా, ఆగస్టు 29 ,ములుగు :** ములుగు జిల్లాలోని మల్లంపల్లి కేంద్రంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో దారుణం చోటు చేసుకుంది. ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న విద్యార్థులపై సీనియర్లు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు.వివరాల్లోకి వెళ్తే.. దిలీప్, వావిలాల దేవన్ అనే ఇద్దరు విద్యార్థులు ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నారు. వీరిద్దరిని లక్ష్యంగా చేసుకున్న సీనియర్లు దాడికి పాల్పడ్డారు. కర్రలతో చితకబాదారు. దీంతో ఫస్టియర్ విద్యార్థులపై దేవన్, దిలీప్ తొడలు, కాళ్లు కమిలిపోయాయి. బాధిత విద్యార్థులిద్దరూ నడవలేని పరిస్థితి ఏర్పడింది. చిన్న గొడవను మనసులో పెట్టుకొని, ముగ్గురు సీనియర్లు తమపై విచక్షణారహితంగా దాడి చేశారని బాధిత విద్యార్థులు వాపోయారు.ఈ ఘటనపై బాధత విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీనియర్ల దాడిని తీవ్రంగా ఖండించారు. దాడికి పాల్పడ్డ సీనియర్ ఇంటర్ విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకోవాలని పేరెంట్స్ డిమాండ్ చేశారు.

# మన సంస్థ - మన గని

**అవగాహన కలిగించిన జీఎం**



**టి మీడియా, ఆగస్టు 29,పినపాక ప్రతినిధి:** సింగరేణి మల్టీ డిపార్ట్మెంట్ బృందం మణుగూరు ఏరియా వ్యాప్తంగా ఈ నెల 26వ తేదీ నుండి 29వ తేదీ వరకు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమలలో భాగంగా శుక్రవారం మణుగూరు ఏరియా పికేఓసీ%-%2 ను సందర్శించి 2వ షిఫ్ట్ ఉద్యోగులతో, అధికారులతో మన సంస్థ, మన గని, మన బాధ్యత అనే అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మల్టీ- డిపార్ట్మెంట్ బృందం కన్వీనర్, జీఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ, అంకితభావం, సమిష్టి కృషితో నాణ్యత, రక్షణతో కూడిన ఉత్పత్తికై పాటు పడుతూ,ఇతర ప్రభుత్వ-ప్రైవేటు సంస్థలకు ఆదర్శముగా నిలుద్దామని, అందుకు సింగరేణి సంస్థ ఉద్యోగుల%శీ%దరూ అంకిత భావంతో తమ విధులను నిర్వర్తించాలని తెలియజేశారు. ఇప్పటికే పికేఓసి -2 లో అధికారులు, కార్మికులు అనే తేడాలు లేకుండా సమిష్టి కృషితో ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఏరియా లక్ష్యాలను సాధించడ%శీ%లో తన వంతు పాత్ర పోషిస్తూ 2025-26 సంవత్సరంలో మణుగూరు వార్షిక ఉత్పత్తి లక్ష్యమైన 114.90 లక్షల టన్నులు మరియు 72 మిలియన్ టన్నులను సమిష్టి కృషితో సాధించాలన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ రక్షణతో సాధి%శీ%చడానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచిస్తూ కంపెనీ ముందున్న సవాళ్ళు, ఏరియా ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణా తదితర అంశాల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కూలంకషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ ఆర్. శ్రీనివాస్ , ఏజీఎం(ఐఈడి) సిహెచ్. రాంబాబు , ప్రాజెక్టు అధికారి పికేఓసి టి. లక్ష్మీపతి గౌడ్ , డిజిఎం(పర్సనల్) ఎస్ రమేశ్ , ప్రాజెక్ట్ ఇంజినీర్ పికేఓసి వీరభద్రుడు , మేనేజర్ పికేఓసి సురేశ్ , ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ వై. రాంగోపాల్ , ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణం రాజు , సీనియర్ పర్సనల్ అధికారి డి.నరేశ్ , సంక్షేమ అధికారి వంశీ కృష్ణ , ఇతర అధికారులు పికేఓసి ఉద్యోగులు పాల్గొన్నారు.

## మార్కెట్ ప్రారంభించిన ఎస్పీ

అందుబాటులో ఉండే విధంగా మెగా సూపర్ మార్కెట్ గా బిగ్ బజార్ ను నెలకొల్పడంఅభినందనీయమన్నారు. అభివృద్ధిలో ఏమాత్రం వెనకడుగు వేయకుండా హైదరాబాద్ లాంటి మహానగరాలకు దీటుగా వ్యాపార సంస్థలు కొత్తగూడెంలో నెలకొల్పడం చూస్తుంటే జిల్లా కేంద్రం ఎంతగా అభివృద్ధి చెందిందో స్పష్టంగా అర్థమవుతుందని తెలిపారు.



## యూరియా కోసం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి

**టి మీడియా, ఆగస్టు 29 , మహబూబాబాద్:** యూరియా కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ముమ్మరమవుతున్నాయి. ఒక్క యూరియా బస్తా కోసం రైతులు రోజుల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంటున్నది. ఆగ్రహించిన రైతన్నలు పలు ప్రాంతాల్లో అధికార పార్టీ నాయకులను అడ్డుకుంటున్నారు. తాజాగా మహబూబాబాద్జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ క్యాంపు కార్యాలయాన్ని రైతులు ముట్టడించారు. శుక్రవారం యూరియా కోసం పట్టణ కేంద్రానికి రెడ్డియాల, కంబాలపల్లి రైతులు వచ్చారు.అధికారులు యూరియా లేదని చెప్పడంతో ఆగ్రహించిన రైతులు పట్టణంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. యూరియా ఇచ్చేదాకా ఇక్కడి నుంచి కదిలేది లేదని నినాదాలు చేశారు. ఒక దశలో క్యాంపు కార్యాలయ గేట్లను పోలీసులు మూసివేయగా వాటిని తోసుకుంటూ లోపలికి వెళ్లారు. చివరకు ఎమ్మెల్యే వ్యవసాయ అధికారులకు ఫోన్ చేసి రైతులకు యూరియా పంపిణీ చేయాల్సిందిగా సూచించారు. రైతులను పోలీసులు బుజ్జగించి అక్కడి నుంచి పంపించారు.